

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 08 నవంబర్ 2024 పేజీలు : 04

నిర్లక్ష్యం వీడకపోతే నేనే ఫీల్డ్‌లోకి దిగాల్సి వస్తుంది

- అధికారుల తీరుపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఫైర్

చెత్తా చెదారాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, నవంబర్ 7 ప్రభాతవార్త

గత ఐదేళ్లుగా ఉన్న నిర్లక్ష్యమే. ఇప్పటికీ అధికారుల్లో కనిపిస్తోందని, మీరు ఆ నిర్లక్ష్యం వీడకపోతే నేనే ఫీల్డ్‌లోకి దిగి పని చేయాల్సి ఉంటుందని అనంతపురం అర్బన్ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఇవాళ ఆయన 18వ డివిజన్‌లో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పర్యటించారు. ఉదయం 7 గంటల నుంచి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ, వీధిలైట్లు, రోడ్ల సమస్యల గురించి ప్రజలు వివరించారు. కనీసం డ్రైనేజీలు కూడా శుభ్రం చేయలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. గతంలో 35 అడుగులకు పైగా ఉన్న రోడ్లు నేడు 20 అడుగులకు కుచించుకుపోయాయని, ఇలా అక్రమణలు ఉంటే డ్రైనేజీలు,రోడ్ల పరిస్థితి ఏంటని అసంతృప్తి వ్యక్తం చేశారు. మరోవైపు ఆర్‌కె.నగర్‌లో నెల క్రితం చిన్న కల్వర్టు నిర్మించమని చెప్తే.. అధికారులు ఇప్పటి వరకు పని చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఇలాగే నిర్లక్ష్యంగా ఉంటే నేనే ఫీల్డ్‌లోకి దిగి పని చేయాల్సి ఉంటుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గాజుల ఆదెన్న, టిడిపిరాష్ట్ర నాయకులు గంగారామ్, మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, మాజీ కో ఆప్షన్ మెంటర్ మున్వర్, టిడిపి సీనియర్ నాయకుడు మణికంట బాబు, మైనార్టీ నాయకుడు తాజుద్దీన్, రాయలసీమ బలిజ సంఘం యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు ముస్తక్, హసీనా, సికిందర్, తమ్మినేని శ్రీవర్ధన్, రామ్మోహన్ చౌదరి, తలారి అంజి, సిరిశాల రాంబాబు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో గాడితప్పిన పాలన

- అధికారుల సమన్వయలోపంతో తిష్టవేసిన సమస్యలు

- ఉన్నతాధికారి వ్యవహారశైలిపై అంతర్గత విమర్శలు

గుంతకల్లు, నవంబర్ 7 ప్రభాతవార్త

మున్సిపల్ కార్యాలయంలో పాలన గాడితప్పుతున్నట్లు తెలుస్తోంది. అధికారుల మధ్య సమన్వయలోపంతో సమస్యలు తిష్టవేస్తున్నాయి. కీలకశాఖ అధికారులను ఉన్నతాధికారి మామూళ్లు అడుగుతున్నట్లు బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో సంబంధిత అధికారులు ఆయనపై గుర్రు మంటున్నారు. అంతేకాకుండా తమ పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని మరికొంత మంది అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఏ అధికారి కూడా ఇలా వ్యవహరించలేదని వారిలో వారే చెవులు కొరుక్కుంటున్నారు. అలాగే రెగ్యులర్ కార్మికులు వారి స్థానంలో ఇతరులను పెట్టి పనిచేయిస్తున్నారని అందుకు కూడా తనకు ముడుపులు ఇవ్వాలని అధికారి అడిగినట్లు తెలిసింది. గత వారం రోజుల క్రితం సచివాలయం అడ్మిన్లతో ఇంటి పన్నుపై జరిగిన రివ్యూ సమావేశంలో ఆ అధికారి వ్యవహరించిన తీరుపట్ల పలువురు మహిళా ఉద్యోగులు తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇదిలా వుండగా ఆయన గతంలో పనిచేసిన ప్రాంతంలో కూడా ఓ విషయంపై ఆరోపణలు వెల్లువెత్తాయి. అసలే పట్టణంలో పారిశుద్ధ్యం పడకేసింది. శివారు కాలనీల పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైంది. రెండు మూడు నెలలకు ఒకసారి కూడా అక్కడ పారిశుద్ధ్య పనులు జరగడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఈ సమస్యలపై అనేక సమావేశాల్లో ఆయా వార్డుల కౌన్సిలర్లు అధికారులను నిలదీసిన సందర్భాలు చాలా వున్నాయి. అయినా అధికారులు సమస్యలపై దృష్టి సారించడంలేదని పలువురు కౌన్సిలర్లు బాహాటంగా చర్చించుకుంటున్నారు. వీటితో పాటు పట్టణంలో ప్లాస్టిక్ కవర్ల వాడకం విపరీతంగా పెరిగిపోతున్నా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడడంలేదు. నెలకొన్న సమస్యలపై దృష్టి సారించాల్సింది పోయి ఇదేమి బాపతంటూ ఉద్యోగులు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికైనా ఆ ఉన్నతాధికారి తోటి ఉద్యోగులతో సఖ్యతగా మెలిగి పట్టణాభివృద్ధికి కృషి చేయాలని పట్టణప్రజలు కోరుతున్నారు.

ధైర్యంగా ప్రశ్నించండి

- అండగా మేముంటాం.. - ఎస్పీని బదిలీ చేయడం అధికారులను భయపెట్టడమే

- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 7 ప్రభాతవార్త

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడం అప్రజాస్వామికమని ధైర్యంగా అక్రమాలను ప్రశ్నించండి అండగా మేముంటామని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. గతంలో తాము ఎన్నో ప్రభుత్వాలను చూశామని, గతంలో ఎన్నడూ లేని విధంగా, ఏ పార్టీ ఏ ప్రభుత్వం లేని విధంగా ఐదు నెలల కూటమి పాలనలో అక్రమాలు, దౌర్జన్యాలు అధిక మయ్యాయని, ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా డైవర్ట్ పాలిటిక్స్ చేపడుతున్నార న్నారు. కూటమి వైఫల్యాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మద్యం షాపులు విచ్చల విడిగా ఏర్పాటు, బెల్టు షాపులు వీధికొకటి ఏర్పాటు చేయడంపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా అని ప్రశ్నించారు. పెరిగిన విద్యుత్ చార్జీలపై ప్రశ్నించినా, ఇసుక అక్రమరవాణాపై ప్రశ్నించి నా,చౌకధాన్యపు డిపోలలో సరిగా సరుకులు ఇవ్వని రీతిపై ప్రశ్నించినా అక్రమ కేసులు పెట్టడం ఏంటన్నారు. సుప్రీం కోర్టు స్పష్టంగా 41ఎ నోటీసు ఇచ్చిన వివరణ తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చిననప్పటికీ వాటిని ఉల్లంఘిస్తూ అక్రమంగా అరెస్టు చేయడమే కాకుండా థర్డ్ డిగ్రీలకు పాల్పడుతున్నారన్నారు. అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలం నక్కలపల్లికి చెందిన వైసీపీ కార్యకర్త సంజీవరెడ్డిని బుధవారం అరెస్టు చేశారని, తాము ఆరాతీస్తే పుట్టపర్తి పోలీసులు అదుపులో ఉన్నారనితెలిసిందన్నారు. అక్కడ డిఎస్పీతో తాను మాట్లాడితే తమ వద్ద లేదని అంటున్నారన్నారు. తీసుకెళ్లిన వ్యక్తిని ఎక్కడ పెట్టాలో కూడా తెలియకుండా పోలీసులు వ్యవహరిస్తుండటం సరైన తీరు కాదన్నారు. ఇటీవల జిల్లా పర్యటనలో డిజిపి రాజ్యాంగ బద్ధంగా పని చేస్తామని చెబితే తాము సంతోషించామని, మాటచెప్పిన 24 గంటల్లోనే రాజ్యాంగ ఉల్లంఘన రీతిలో వ్యవహరిస్తుండటం సరైంది కాదన్నారు. కడప జిల్లాలో 41ఎ నోటీసు ఇచ్చి విడుదల చేశారంటూ సాక్షాత్తు ఎస్పీని గంటల వ్యవధిలో బదిలీ చేయడం ఐఏఎస్, ఐపిఎస్‌లను బెదించడంలో భాగమేనన్నారు. అరాచక పాలనకు డిజిపి, సిఎస్‌లు అండగా నిలవద్దని సూచించారు. అధికార పార్టీలకు తొత్తులుగా మారితే మిమ్మల్ని మేము ప్రశ్నిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా కూటమి నేతలు రెడ్ బుక్ రాజ్యాంగం కాకుండా అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో వైసీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ రమణారెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ సంస్కరణలకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు

- రూ.505 కోట్లతో 5 ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్లను వర్చువల్ విధానంలో ప్రారంభించిన ముఖ్యమంత్రి

- శ్రీసత్యసాయి జిల్లాలో ప్రథమంగా గోరంట్ల వద్ద రూ.48.98 కోట్లతో సబ్‌స్టేషన్ ప్రారంభం

- రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- రాష్ట్ర బిసి సంక్షేమం, చేనేతజౌళిశాఖామంత్రి సవితమ్మ, ఎంపి బికె పార్థసారథి

ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంపి బికె పార్థసారథి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ చేతన్

ప్రారంభసభలో మాట్లాడుతున్న మంత్రి

ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి

ముఖ్యమంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న దృశ్యం

గోరంట్ల, నవంబర్ 7 ప్రభాతవార్త

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ముందు ఆలోచనతోగతంలో విద్యుత్ సంస్కరణల అమలుకు శ్రీకారం చుట్టారని రాష్ట్ర బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మ పేర్కొన్నారు. గురువారం గుంటూరు జిల్లా నుండి తాళ్లాయపాళెంలో 505 కోట్లతో నిర్మించిన 400/200 కెవి గ్యాస్ ఇన్సులేటెడ్ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన సిఎం చంద్రబాబునాయుడు. ఇదే ప్రాంగణం నుండి 702 కోట్లతో నిర్మించిన 5 సబ్‌స్టేషన్లను ప్రారంభించి 4,665 కోట్లతో చేపట్టనున్న 14 ఏపి ట్రాన్స్‌కో పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. గోరంట్ల మండలంలోని బి.గొల్లపల్లి గ్రామంలో 230/132 కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని సైతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు రాష్ట్ర బిసి సంక్షేమశాఖా మంత్రి సవితమ్మ, హిందూపురం ఎంపి బికె పార్థసారథి, కలెక్టర్ టిఎస్ చేతన్, ఏపి ట్రాన్స్‌కో అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్ అందించేందుకు, లో ఓల్టేజి సమస్య, వ్యవసాయానికి పగటిపూట 9 గంటల విద్యుత్ సరఫరా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల కోట్ల విలువైన విద్యుత్ ప్రాజెక్ట్‌లను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారని, గోరంట్ల 78.98 కోట్ల రూపాయలతో విద్యుత్ ఉపకేంద్రం ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని మంత్రి పేర్కొన్నారు. ఈ సబ్‌స్టేషన్ వల్ల గోరంట్ల, చిలమత్తూరు, పుట్టపర్తి మండలాల్లోని వినియోగదారులకు ఉపయోగకరంగా వుంటుందన్నారు. ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లా పరిసర ప్రాంతాల్లో ఉత్పత్తి అయిన సౌర, పవన విద్యుత్‌ను ఆంధ్రప్రదేశ్ గ్రిడ్‌కు అనుసంధానం చేయుటకు ఈ విద్యుత్ ఉపకేంద్రాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో గృహ, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలను తీర్చేందుకు 33 కెవి ఫీచర్స్‌ను కూడా మంజూరు చేయడం జరిగిందని త్వరలో ఈ పనులు కూడా చేపట్టి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. హిందూపురం ఎంపి బికె పార్థసారథి మాట్లాడుతూ ఎక్కడైతే పవన్ వుంటుందో అక్కడ అభివృద్ధి చెందుతుందని ఈ సబ్‌స్టేషన్ వల్ల పారిశ్రామిక వాడలు అభివృద్ధి చెందుతాయన్నారు. సత్యసాయి జిల్లాలో అపారమైన భూమి వుందని పవన విద్యుత్, సౌర విద్యుత్ ఏర్పాటు కొరకు రైతులు ముందుకు వచ్చారంటే వారికి మంచి ఆదాయం లభించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలోని అన్ని పంచాయతీల ఆమోదంతో పవన విద్యుత్, సౌర విద్యుత్ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు. కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ సౌర వనరును సమగ్రంగా సంపూర్ణంగా వినియోగించుకోగలిగితే విద్యుత్ కొరతను అధిగమించవచ్చన్నారు. సౌర విద్యుత్ ఏర్పాటుకు రైతుల నుండి భూములు కోరుతున్నారని నిరుపయోగంగా వున్న భూమిని రైతులకు అప్పగించవచ్చని పవన, సౌర విద్యుత్ డ్రిగ్‌కు అనుసంధానించే పనుల కోసం ఈ రోజు శిలాఫలకం ఆవిష్కరించడం తెలిపారు. అదనంగా రైతులకు ఆదాయం సమకూర్చడం జరుగుతుందని ఎకరానికి 30 వేలు అందచేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మడకశిర, కదిరి ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సువర్ణ, ఏపిట్రాన్స్‌కో అధికారులు వి.శ్రీధర్, టిడిపి జిల్లా కార్యదర్శులు సామకోటి ఆదినారాయణ, కొత్తపల్లి నరసింహులు, మండల కన్వీనర్ సోమశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచు నరేష్, ఉత్తమరెడ్డి, నిడిమామిడప్ప, నిమ్మల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, నీలకంఠారెడ్డి, ఉమర్‌ఖాన్, పసుపులేటి శ్రీనివాసులు, కమ్మవారిపల్లి సుధాకర్‌రెడ్డి, మెడికల్‌స్టోర్ శ్రీనివాసులు, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, పట్టణ కన్వీనర్ రఘునాథరెడ్డి, కురుమల జయరాం, నరేంద్రరాయల్, మల్లాపల్లి వెంకటరెడ్డి, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, జిల్లా కార్యదర్శి సురేష్, అనిల్‌కుమార్‌యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, కె.బాలకృష్ణ, బాలాజీ, వరప్రసాద్, సర్పంచు రామాంజినేయులు, ఎంపిటిసి మంజునాథ్‌గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు

విద్యార్థుల అపార్ అప్‌డేషన్ త్వరితగతిన పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 7 ప్రభాతవార్త

జిల్లాలో విద్యార్థుల అపార్ అప్‌డేట్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. అనంతపురం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గురువారం విద్యార్థుల అపార్ అప్‌డేషన్, తదితర అంశాలపై జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష అధికారులు, అన్ని మండలాల విద్యాశాఖ అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల అపార్ అప్‌డేషన్ ప్రక్రియలో ఆటంకాలను అధిగమించేందుకు విద్యాశాఖ అధికారులు, ఆధార్ నోడల్ ఆఫీసర్ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యార్థుల జనన ధృవీకరణ పత్రాలు విషయంలో నకిలీ పత్రాలు జారీ చేసేవారు వాటిని తెచ్చి అవకతవకలకు పాల్పడేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 3,71,001 మంది విద్యార్థులు అపార్ అప్‌డేషన్ చేయాల్సి వుండగా ఇప్పటి వరకు 1.90 లక్షల మంది విద్యార్థులకు జనరేట్ చేయగా ఇంకా 1.80లక్షల మంది విద్యార్థులకు అపార్ అప్‌డేషన్ చేయాల్సి వుందన్నారు. ప్రతి రోజు 15 వేల మంది విద్యార్థులకు అపార్ అప్‌డేషన్ చేపట్టాలని కలెక్టర్ తెలియచేశారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

సాగునీటి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

- సీపిఎం డిమాండ్

అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా వెనుకబాటుకు కారణమైన సాగునీటి ప్రాజెక్టుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిరసనగా సీపీఎం పార్టీ చేస్తున్న ఆందోళనలో భాగంగా బుధవారం అనంతపురం అర్బన్ స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌ని వారి కార్యాలయంలో కలిసి అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి సాగునీటి ప్రాజెక్టుల కోసం రేపు పెట్టే బడ్జెట్‌లో నిధులను కేటాయించేలాగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలను కోరుతూ బుధవారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రాంభూపాల్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. ఒకవైపు వర్షాలు అధికమై తుంగభద్ర డ్యాం ఇప్పటికే మూడు సార్లు పొంగి పొర్లుతున్న అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి చెరువుల్లో చుక్క నీరు లేకుండా పోయిందని తెలిపారు. వరదలు వచ్చినప్పుడు వృథాగా పోతున్న నీరును కాలువల ద్వారాచెరువులకు కుంటలకు మళ్లిస్తేరైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.హెచ్ఎల్‌సి పనులను ఆధునీకరించడం లేదని తెలిపారు. కావున మీరు రాబోయే బడ్జెట్‌లో సాగునీటి కోసం నిధులను కేటాయించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మీరు తెలిపిన విషయాలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అనంతపురం జిల్లాను సస్యశ్యామలం జిల్లాగా మారుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు నాగేంద్ర, సిపిఎం పార్టీ రామిరెడ్డి, ఒకటవ నగర కార్యదర్శి నగర నాయకులు వెంకటనారాయణ, మూర్తుజ, ఇర్ఫాన్, లక్ష్మినారాయణ, వీరస్వామి, ఎర్రిస్వామి, ఏటిఎం నాగరాజు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నేతలు

ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును సన్మానించిన ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును సన్మానిస్తున్న ఎంఎస్.రాజు

మడకశిర నవంబర్ 07 ప్రభాతవార్త;

తిరుమల తిరుపతి దేవస్థానం 54వ పాలక మండలిలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు బుధవారం తిరుమలలో ప్రమాణ స్వీకారం చేసిన తరువాత శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకొని, గురువారం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును కలసి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును ఘనంగా సన్మానించి శ్రీవేంకటేశ్వరస్వామి ప్రతిమను అందించారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు ఎంఎస్.రాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

02ATP27_02ATP27.qxd 07-11-2024 PM 11:21 Page 1

నేషనల్ అవార్డుకు ఎంపికైన ఆకలి బంధం నాగయ్య

రాయదుర్గం, నవంబర్ 07 ప్రభాతవార్త:

నాగయ్య ఫైల్‌ఫోటో

నవంబర్ 14వ తేదీన సోమలరాజు ఫౌండేషన్ నిర్వహించే చిల్డ్రన్స్ డే సెలెబ్రేషన్స్ 12వ వార్షికోత్సవం మరియు నేషనల్ అవార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశం నలుమూలల నుండి సమాజానికి నిస్వార్థంగా సేవలు అందిస్తున్న సేవకులను గుర్తించి అవార్డు ఇవ్వాలనే బహుగొప్ప సంకల్పంతో రాయదుర్గం పట్టణానికి చెందిన(ఆకలి బంధం)స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నాగయ్యను మదర్ థెరిసా నేషనల్ అవార్డుకు ఎంపికచేసినట్టు సోమలరాజు ఫౌండేషన్ వారు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

శెట్టూరు, నవంబర్ 7 ప్రభాతవార్త

కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ఉసిరిపాటి బ్రహ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో నవంబర్ 16న విజయవాడ నగరంలో ఎమ్మార్పిఎస్ 30 సంవత్సరాల ఉద్యమ పోరాటం కార్యక్రమానికి సంబంధించి గురువారం శెట్టూరు మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం దగ్గర కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. సుప్రీం కోర్టు వర్గీకరణ తీర్పు ఇచ్చి ఇన్ని రోజులైనా వర్గీకరణ చేయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలిసి ఒత్తిడి తీసుకువచ్చే విధంగా పోరాటం చేయాలని 30 సంవత్సరాల సుదీర్ఘ ఎమ్మార్పిఎస్ పోరాటంలో మన విజయాల గురించి ఉద్యమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు సన్మానించుకుని ఉద్యమ కార్యచరణ అన్నగారు వివరిస్తారు కనుక అనంతపురం జిల్లా నాయకులు కళ్యాణదుర్గం తాలూకా మండల గ్రామ ఎమ్మార్పిఎస్ నాయకులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పిఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి మాదిగ, అనంతపురం జిల్లా నాయకులు పిఎస్‌చాంద్ బాషా, కళ్యాణదుర్గం తాలూకా గౌరవాధ్యక్షులు ఆనంపల్లి రామన్న, శెట్టూరు మండల అధ్యక్షులు వెట్టి తిప్పేస్వామి కంబదూరు మండల అధ్యక్షులు గంపల రామాంజి శెట్టూరు మండల అధికార ప్రతినిధి అనుంపల్లి బాబు శెట్టూరు మండల ఉపాధ్యక్షులు బసంపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

భూ అక్రమాలపై.. ఆకాశవాణి కలెక్టర్ ఫోన్ ఇన్‌లో ఫిర్యాదు

కంబదూరు, నవంబర్ 7 ప్రభాతవార్త

మండలంలో జరుగుతున్న భూ అక్రమాలపై గురువారం అనంతపురం కలెక్టర్ వినోద్‌కుమార్ ఆకాశవాణిలో నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో భాగంగా పలు ఫిర్యాదులందాయి. నేరుగా ఓ రైతు కలెక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడి భూ అక్రమాల గురించి వివరించారు. ఫోన్‌లో సానుకూలంగా స్పందించిన కలెక్టర్, ఆర్డిఓ, తహశీల్దారు క్షేత్రస్థాయిలో పర్యటించి న్యాయం చేస్తారని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. మరొక వ్యక్తి మండల కేంద్రంలోని చెక్‌పోస్టు నుంచి ఆర్టిఇసి బస్టాండ్ వరకు రోడ్లు భవనాల శాఖ పరిధిలోని స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడాలపై కలెక్టర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ కళ్యాణదుర్గం ఆర్డిఓ త్వరలో కంబదూరులో పర్యటించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపినట్లు సమాచారం.

ప్రాణాలు తీసే అత్యంత ప్రమాదకరమైన వ్యాధి క్యాన్సర్...

డి.హీరేహాళ్, నవంబర్ 07 ప్రభాతవార్త:

క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తున్న మలేరియా సబ్‌యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్

ప్రాణాలు తీసే అత్యంత ప్రమాదకరమైన వ్యాధి క్యాన్సర్ అని కానీ ప్రారంభంలోనే ఈ వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకోవడం వల్ల ప్రాణాపాయ స్థితి నుండి తప్పించుకోవచ్చని క్యాన్సర్ లక్షణాలు పై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గివుండాలని మలేరియా సబ్‌యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ తెలియజేశారు. గురువారం డి.హీరేహాళ్ మండలంలోని నాగలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాగలాపురం, కాదలూరు గ్రామాల్లో క్యాన్సర్ జాతీయ అవగాహన దినం సందర్భంగా క్యాన్సర్‌పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాన్సర్ ఉన్నవారు ఒకానొక సమయంలో చాలా బరువు తగ్గి పోతుంటారని, ఐదు కంటి ఎక్కువ కేజీలు బరువు తగ్గి పోతుంటారని, ఐదు కంటి ఎక్కువ కేజీలు బరువు తగ్గడాన్ని క్యాన్సర్ తొలి సంకేతకంగా చూడాలని, క్యాన్సర్ లక్షణాలలో అలసట ముఖ్యమైనదని, అలసట విపరీతంగా ఉంటుందని, విశ్రాంతి తీసుకున్న కూడా అలసట నుంచి బయటపడలేరనీ, క్యాన్సర్ పెరుగుతుంది అనేదానికి ఇది ప్రధాన సంకేతకంగా ఉంటుందనీ తెలిపారు. మండలంలో రక్తం పడితే అది పెద్ద పేగు క్యాన్సర్‌కు, మూత్రంలో రక్తం కనిపించడం బ్లాడరు లేదా కిడ్నీ క్యాన్సర్‌కు సంకేతమని తెలిపారు. చిన్న చిన్న గాయాలైన ఎక్కువకాలం మానకపోవడం నాలుగు వారాల కంటే దృష్టి పెట్టాలని సూచించారు. పుట్టమచ్చలు పెరిగి వాటి నుంచి రక్తం కారడం, చర్మ క్యాన్సర్ లక్షణం, నోటి క్యాన్సర్ వల్ల నోట్లో పుండు కూడా త్వరగా మానకపోవడం, రొమ్ము లేదా ఇతర శరీర భాగాలలో కణితలు ఏర్పడటం ఉటుందన్నారు. గర్భాశయ క్యాన్సర్ వల్ల ఎక్కువగా రక్తస్రావం కావడం, ఆహారం మ్రింగడంలో ఇబ్బంది, జీర్ణమగుటలో ఇబ్బంది, విపరీతమైన దగ్గు క్యాన్సర్ లక్షణాలన్నారు. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప వైద్యశాలలో స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం అరుంధతీ, ఎంఎల్‌హెచ్‌పి లక్ష్మి, నారాయణ, ఆశాకార్యకర్తలు వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నూతన యస్ఐ నేంద్రకుమార్‌నూ కలిసిన గుండిగానపల్లి టిడిపి నాయకులు

బ్రహ్మసముద్రం, నవంబర్ 7 ప్రభాతవార్త

నూతన ఎస్ఐ నరేంద్రకుమార్‌కి అభినందనలు తెలియజేస్తున్న టిడిపి నాయకులు

మండల పరిధిలోని గుండిగానపల్లి గ్రామంనకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు నూతన యస్ఐ నరేంద్రకుమార్ బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్రతెలుగు రైతుకార్యదర్శి కురుగొడ, కళ్యాణదుర్గం నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడునీలాస్వామి, మాజీ మార్కెట్ యార్డు డైరెక్ట్ నాగిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు శివలింగప్ప, ఐటిడిపి బజ్జన్న గౌడ్ బైరవానితిప్ప గ్రామ క మిటీ అధ్యక్షుడు కురిమల్ల కళ్యాణదుర్గం నియోజకవర్గ కురుబసంఘం యువజన అధ్యక్షుడు సోమశేఖర్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో మెరిసిన బ్రహ్మసముద్రం విద్యార్థి

బ్రహ్మసముద్రం, నవంబర్ 7 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని జి.శివలింగమ్మ అండర్ 17 విభాగంలో శ్రీ కాకుళం జిల్లాలో జరిగే రాష్ట్రాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో 4/400 రిలే టీం విభాగంలో రెండో స్థానంలో నిలవడం జరిగింది. విద్యార్థిని ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి, పిఈటి ఇబ్రహీం ఉపాధ్యాయులు అభినందించారు.

గ్రామంలో వీధి దీపాలు వేయించిన సర్పంచు

బ్రహ్మసముద్రం, నవంబర్ 7 ప్రభాతవార్త

వీధి దీపాలను ఏర్పాటు చేయిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని బైరవాని తిప్ప పంచాయితీ పోలేపల్లి గ్రామంలో గౌరమ్మ జాతరను పురస్కరించుకొని వీధిదీపాలను సర్పంచు శెట్టిగారి మంజునాథ్ వేయించడం జరిగింది. వీధి దీపాలు వేయించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

బ్రహ్మసముద్రం పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన డియస్‌పి రవిబాబు

బ్రహ్మసముద్రం, నవంబర్ 7 ప్రభాతవార్త

యస్ఐకి సూచనలు ఇస్తున్న డిఎస్‌పి రవిబాబు

మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను కళ్యాణదుర్గం డిఎస్‌పి రవిబాబు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. అనంతరం యస్ఐ నాగేంద్రకుమార్‌కు సూచిస్తూ మండల పరిధిలోని గ్రామాలలో లా అండ్ ఆర్డర్ సక్రమంగా నిర్వర్తించేలా చూడాలని అసాంఘీక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంతరివారి నైనా ఉపేక్షించరాదని, సూచించారు. స్టేషన్‌ను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

దాసరి శకుంతలమ్మ 12 వ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం

అనంతపురం కల్చరల్, నవంబర్ 7 ప్రభాతవార్త

అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో దాసరి శకుంతలమ్మ 12వ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె కుమారులైన డి.శ్రీనివాసులు, డి.బాలాజీలు గురువారం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కోడల్లు మాధవీలత,సోభారాణి , మనవరాలు వినూత్న మనవల్లు నిఖిల్, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితునికి ఆర్థికసాయం

లేపాక్షి, నవంబర్ 7 ప్రభాతవార్త


కిడ్నీ బాధితునికి ఆర్థిక సాయం అందచేస్తున్న రామానందన్

మండలంలోని గలిబిపల్లి గ్రామానికి చెందిన చౌడప్ప అనే వ్యక్తి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న నమాజసేవకులు, లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ గురువారం చౌడప్ప నివాసానికి వెళ్లి పరామర్శించి ఆయనకు మనోధైర్యం చెప్పి తనవంతుగా 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. ఈ సందర్భంగా రామానందన్‌కు చౌడప్ప కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కుమారుడు బోర్ల అంజినరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు - ఎస్సై

కుందుర్పి, నవంబర్ 7 ప్రభాతవార్త

విధి నిర్వహణలో గతి తప్పిన పోలీసులను గాడిలో పెడతానని, మండలంలో అసాంఘీక శక్తులపై ఉక్కుపాదం మోపుతానని కుందుర్పి ఎస్సై నగేష్ స్పష్టం చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్లట గురువారం ఎస్సై విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొందరు పోలీసు అధికారులు, సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతూ పోలీస్ వ్యవస్థకు చెడ్డపేరు తెస్తున్నారన్నారు. కొందరు సీనియర్ పోలీసు అధికారులు అసాంఘీక శక్తులతో చేతులు కలపడం వల్ల ఎంత ప్రయత్నం చేసినా ఫలితం వాటిని నియంత్రించలేకపోయామన్నారు. అందిన ఫిర్యాదుల మేరకు ఇప్పటికే కొందరికి తాఖీదులు జారీ చేశామన్నారు. మండలంలో నెలలోపు అసాంఘీక శక్తులపై ఉక్కుపాదం మోపుతామన్నారు. అనంతరం పెండింగ్ కేసులపై ఆరా తీసి త్వరగా పరిష్కరించాలని ఎస్ఐ నగేష్‌ను ఆదేశించారు. సమావేశంలె ఎఎస్ఐ విజయ్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ అక్కులన్న, పోలీసులు పాల్గొన్నారు.

రాజుకు నామినేటెడ్ అవకాశం కల్పించాలి

డి.హీరేహాళ్, నవంబర్ 07 ప్రభాతవార్త:

మాట్లాడుతున్న కోరి మల్లికార్జున

గత 43 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ జండా మోస్తూ రాజకీయమే వృత్తిగా భావిస్తూ తెలుగుదేశం పార్టీ అండగా తన రాజకీయ జీవితాన్ని సాగిస్తున్న నాగళ్లిరాజుకు నామినేటెడ్ పధవి అవకాశం కల్పించాలని ఓబులాపురం సింగిల్ విండో మాజీ అధ్యక్షులు కోరి మల్లికార్జున తెలుగుదేశం పార్టీ అధిష్టానంను కోరారు. గురువారం ఆయన డి.హీరేహాళ్ మండల కేంద్రంలో ప్రభాతవార్తతో మాట్లాడుతూ తన జీవితాన్ని తెలుగుదేశం పార్టీ జండాకి అంకితం చేస్తూ సేవే పరమావధిగా భావిస్తూ మండలకేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పిలిచిన వెంటనేపలకరిస్తూ వారిసమస్యలు పరిష్కరిస్తూఅండగా నిలుస్తున్నారన్నారు. నిస్వార్థంతో నిత్యం సేవ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తున్న నాగళ్లి రాజుకి తమ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నాగళ్లి రాజును సీనియార్టీని గుర్తించి ఆయన కష్టానికి ఫలితం అందించే విధంగా అధిష్టానంతో చర్చించి మలి విడతలో ఆయనకు నామినేటెడ్ పధవి వచ్చేలా కృషి చేయాలని ఆర్థిస్తున్నామని ఆయన తెలిపారు.

దుస్తులు, రక్షణా పరికరాలను అందించిన ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, నవంబర్ 07 ప్రభాతవార్త:

దుస్తులు, రక్షణా పరికరాలను పబ్లిక్ హెల్త్ వర్కర్లకు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

పట్టణంలోని పురపాలక సంఘం పరిధిలో పనిచేస్తున్న పబ్లిక్ హెల్త్ వర్కర్లకు ప్రభుత్వం నుండి అందించే దుస్తు లు, రక్షణ పరికరాలను గురువారం స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివా సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న దుస్తులు, రక్షణ పరికాలను పబ్లిక్ హెల్త్ వర్కర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు పద్మజ, మాజీ వైస్ చైర్మెన్ కడ్డిపుడి మాబూసాబ్, గార్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు టంకాశాల హనుమంతు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్న కృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కాలవ

కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం. ఎమ్మెల్యే కాలవ తల్లిదండ్రుల ఆశలు అడియాశలుగా మారిన బబ్లు మరణం.

గుమ్మఘట్ట, నవంబర్ 07 ప్రభాతవార్త:

బాలుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కాలవ, తెదేపా నాయకులు

కృష్ణకిషోర్(బబ్లు) ఫైల్‌ఫోటో

మండల పరిధిలోని బిటిపి గ్రామంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బిటిపి చిన్న కృష్ణ కుటుంబాన్ని గురువారం రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పరామర్శించారు. గత నెల 14వతేదీన బిటిపి చిన్న కృష్ణ మనవడు జ్యోత్స్న మరియు వన్నూరప్ప కుమారుడు లేక లేక దేవుడు కనికరించి 9సంవత్సరాలకి ఒకానొక సంతానంగా కుమారుడు కృష్ణకిషోర్ (బబ్లు)(05) అబ్బాయి ఆంజినేయస్వామి దేవాలయంలో సుమారు 9అడుగు లలోతులో ఉన్నటువంఇ నీటి సొంపులో పడి దుర్మరణం చెందిన వార్త తెలిసినదే. నేటికి కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయారు. గురువారం రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కుటుంబాన్ని పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటుదని, భయపడ వద్దని బబ్లు తాత చిన్నకృష్ణ మరియు తల్లిదండ్రులు జ్యోత్స్న వన్నూరప్ప కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ఇలా లేకలేక 9సంవత్సరాలకి ఒకానొక సంతానంగా కుమారుడు కృష్ణకిషోర్(బబ్లు) మదర్స్ హాస్పిటల్ బళ్ళారి నందు జన్మించారన్నారు. కరోనా వైరస్ టైంలో గొంతులో నాళాలు మూసుకొని పోయాయని, బెంగళూరు పట్టణంలో బాప్టిజం హాస్పిటల్‌లో దుర్బిణి ఆపరేషన్‌కు దాదాపుగా అప్పుడు రూ.8లక్షలు ఖర్చుపెట్టి ప్రత్యేకంగా ఆపరేషన్ ద్వారా నయం కలిగిందన్నారు. బాగా ఉన్నదనే సంతోషకరమైన విషయంలో తల్లిదండ్రులు జ్యోత్స్న వన్నూరప్ప కుటుంబ సభ్యులు ఉండటంతో కుమారుడు బాగా గారాబంగా అల్లారు ముద్దుగా పెంచుకుంటున్నారు. మంచి చదువులు చదివించాలనే తల్లిదండ్రులఉ ఆశలు అడియాశలుగా మారాయి. నీటి సొంపులో ప్రాణం వదిలాడు. ఈ విషయంపై కుటుంబ సభ్యులు నేటి వరకు కన్నీరు మున్నీరుగా ఆవేదన చెందుతున్నారు. ఒకానొక కుమారుడు పొగొట్టుకొని బాధను మరవలేక పోతున్నామని తల్లిదండ్రులు విలపించారు. కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గిరిమల్లప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్ కాలువ సన్నన్న, రాయదుర్గం క్లస్టర్ ఇన్‌చార్జ్ టంకశాల హనుమంతు, గోనబావి మిద్దింటి దానవేంద్రప్ప, గుమ్మఘట్ట సర్పంచ్ భర్త సదాశివ, 75వీరాపురం సర్పంచ్ నాగరాజు, బిటిపి జయరాంరెడ్డి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ మార్చి ఇబ్బందులు తీరుస్తాం. డిఈ

డి.హీరేహాళ్, నవంబర్ 07 ప్రభాతవార్త:

పైప్లైన్ మార్పును పరిశీలిస్తున్న డిఈ, సిబ్బంది

వాల్మీకి కళ్యాణమండపం కింద భాగాన ఇబ్బందికరంగా మారిన పైప్లైన్‌ను మార్పు(షిఫ్ట్) చేసి సమస్యను పరిష్కరిస్తామని రాయదుర్గం మున్సిపాలిటి డిఈ రవిప్రకాష్ నాయుడు చెప్పారు. రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు గురువారం రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమసేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆహ్వానం మేరకు ఆయన తన సిబ్బందితో కలిసి పట్టణంలోని మారెమ్మ దేవాలయం వద్ద ఉన్న వాల్మీకి కళ్యాణమండపం భవనంలోపలి భాగంలో పైప్లైన్ మార్చాల్సిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ కోట ప్రాంతంలోని ప్రధాన వాటర్ నుండి ప్రధాన పైప్లైన్ 300ఎంఎం పైపు ద్వారా పట్టణ ప్రజలకు తాగునీరు అందించేందుకు గతంలో ఈ పైప్లైలైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఇది లీకేజీతో ఇటు ప్రజలకు, అటు భవనాల యజమానులకు ఇబ్బందికరంగా మారిందని, 300ఎంఎం పైప్లైలైన్‌ను అమృత్ 2.1పథకం ద్వారా మార్చేం దుకు నివేదికలు తయారు చేయడం జరిగిందని డిఈ తెలిపారు. కోటలోని ప్రధాన నీటి ట్యాంకు నుండి వాల్మీకి కళ్యాణ మండపం తదితర ప్రాంతాల్లో భవనాలు కింద వెళ్లిన పైపును పట్టణంలో 1.2కిలోమీటరన్ల మేర పైప్‌లైన్ మార్పు చేయాల్సి ఉందని ఆయన తెలిపారు. అందు కు అమృత్ 2.1పథకం కింద రూ.34కోట్ల మేర నిధులతో ప్రతి పాదనలు పంపామని, మంజూరై టెండర్లు ముగిసిన వెంటనే పనులు ప్రారంబిస్తామని, ఈ పైప్‌లైన్ మార్పు 2నెలల్లో పూర్తి చేస్తామని డిఈ చెప్పారు. అనంతరం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఇతర సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈలు నరసింహులు, కోదండరాముడు, సీనియర్ ట్విట్టర్ కృష్ణమూర్తి, వాల్మీకి సంక్షేమ సేవా సమితి వాల్మీకి యూత్ హరీష్‌కుమార్, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు తమన్న, నాగరాజు, మిత్రులు, న్యాయవాధి సూర్యజాన్‌సన్ తదితరులు పాల్గొన్నారు.

డిఈని సన్మానిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

50వేలు దాటిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు

-కార్యకర్తల కృషిని ప్రశంసించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, నవంబర్ 7 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో సభ్యత్వనమోదును మండల నాయకులు, కార్యకర్తలు అందరు సమిష్టిగా పనిచేసి రాష్ట్రస్థాయిలోనే అత్యధికంగా ఉండాలని స్థానిక ఎమ్మెలే య అమిలినేని సురేంద్రబాబు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఉత్సాహంగా సాగిన సభ్యత్వాల నమోదు 50వేల మార్కు దాటినట్లు పార్టీ వర్గాలు సోషల్ మీడియాల్లో హల్ చల్ చేస్తోంది. ఎమ్మెల్యే అరోగ్యకారణాల వల్ల అందుబాటులో లేకున్నా అయన అదేశించిన టార్గెట్‌ను సాధించేందుకు క్యాడర్ దూసుకుపోతోంది. గతంతో పోల్చితే నాయకులే సాదారణ సభ్యత్వ రుసుమును భరిస్తూ కేవలం నాయకులపై అధారపడి సభ్యత్వాలను నమోదు చేసి "మమ" అపిసించేవారు. అయితే కళ్యాణదుర్గంలో కొత్త నాయకత్వం వచ్చాక కొత్త మార్పు కూడా వచ్చినట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. సభ్యత్వ నమోదులో కార్యకర్త, ప్రజలకు కూడా బాధ్యత ఉండేలా స్వచ్ఛందంగా వంద రూపాయలు చెల్లించి సభ్యత్వాలను తీసుకోవాలని, వంద రూపాయలు చెల్లిస్తే రూ.5లక్షల ప్రమాదభీమాతో పాటు మట్టిఖర్చులకు రూ.10వేల అర్థిక సహాయం, పిల్లల చదువులకు అర్థిక ప్రోత్సాహం లాంటి అంశాలు కార్యకర్తలు,ప్రజలు విశ్వసించి స్వచ్ఛందంగా సభ్యత్వాలు నమోదు చేసుకోవడంతో భారీ సభ్యత్వాలు నమోదు అయినట్లు తెలుస్తోందిజ. దీనికితోడు ఎమ్మెల్యే దృష్టిలో తాను ఒక నాయకుడుగా పడాలనే తాపత్రయంతో పాటు ఎవరు ఎక్కువ చేస్తే వారికి అంత ప్రాధాన్యత ఉంటుందనే కోణంలో పార్టీ నాయకులు పోటీ పడి పనిచేయడంతో అనూహ్యంగా సభ్యత్వ నమోదు పరిణామాలు అంచనాలు దాటి పెరుగుతున్నాయని భావిస్తున్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఇప్పటిదాకా చేసిన 50వేల సభ్యత్వాలు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు ఇస్తున్నట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. అంతేకాకుండా రాష్ట్రంలోనే ప్రథమస్థానం సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వద్ద మార్కులు సాధించి ప్రశంసలు అందుకోవాలన్న ప్రయత్నాలు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనార సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యేకు మంచిపేరు,ప్రతిష్టలు తెచ్చిపెట్టాలని కార్యకర్తలు అలుపెరగని ప్రయత్నం చేస్తున్నట్లుగా భావిస్తున్నారు. ఏది ఏమైనా సభ్యత్వ నమోదులో కళ్యాణదుర్గం ఏ ర్యాంకులో ఉంటుందో వేచి చూడాల్సి ఉంది.

వికలాంగుడి ఇంటిని కబ్జా నుండి కాపాడండి

కణేకల్లు, నవంబర్ 07 ప్రభాతవార్త:

వినతిపత్రం అందిస్తున్న వికలాంగుడు విజయ్‌కుమార్

మండలంలోని బిదురుకుంతం గ్రామానికి చెందిన బుద్ధిమంతుడు శారీరక వికలాంగుడైన విజయ్‌కుమార్‌కి ఆర్డీటి ఇంటిని గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించి వికలాంగుడైన విజయ్‌కుమార్‌ను గెంటివేశారు. ఆర్డీటి ఇంటిని కబ్జా కోరల నుండి విడిపించి వికలాంగుడికి అప్పగించాలని కళ్యాణదుర్గం ఆర్డీఓకి వికలాంగుల హక్కుల జాతీయ సంఘం జిల్లా అధ్యక్షులు వసంతకుమార్ తదితరులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు ఒక పత్రిక ప్రకటనను గురువారం విడుదల చేశారు. వారు మాట్లాడుతూ కణేకల్లు మండలంలోని బిదురుకుంతం గ్రామానికి చెందిన లింగాయతు శివకుమార్ కుమారుడు విజయకుమార్ బుద్ధిమంతుడు వికలాంగుడు శ్రీ లక్ష్మి సంఘం సభ్యుడుగా 2019సంవత్సరంలో ఆర్డీటిసంస్థ ఇల్లు మంజూరుచేశారు. సర్వేనెంబర్15లో ఇంటిని నిర్మించుకున్నాడని తెలిపారు. ఈ ఇంటిని కోటిరెడ్డి అనే వ్యక్తి తన పలుకుబడితో బలహీనుడైన వికలాంగుల ఇంటినని ఆక్రమించి బయటకు నెట్టి వేశారని ఆరోపించారు. వికలాంగుడికి మద్దతుగా వచ్చేవారిని రాకుండా అడ్డుకున్నారని తెలిపారు. తనతండ్రి పాత ఇంటిలోనే వికలాంగుడు విజయ్‌కుమార్ నివాసం ఉంటున్నారు. ఆక్రమించిన ఇంటిని వికలాంగుడైన విజయకుమార్ కు అప్పగించాలని ఆగ్రామపెద్దలు గోపాల్‌బసవరాజు రుద్రగౌడ సమ తదితరులు తీర్మానం చేసి కోరుతున్నారు. ఇదే విషయా

03ATP06_03ATP06.qxd 07-11-2024 PM 11:46 Page 1

టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్నందుకు డా.శ్రీనాథ్‌కు ఘన సన్మానం

అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నిర్వహిస్తున్న సందర్భంగా డా.శ్రీ నాథ్ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను టిడిపి నేతలు సరిపూటి రమణ, కృష్ణకుమార్‌లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు అనేక సవాళ్లు తన ముందు ఉన్న గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులతో ఉంచినా ప్రకృతి విపత్తు తుఫాన్ వల్ల రాష్ట్రం దెబ్బతిన్నా చంద్రబాబు వాటి అన్నటికీ పరిష్కారం చూపుతూ నేను ఉన్నా అని రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో ఎక్కడ రాజీ పడకుండా చేయడం చూసి మేధావి వర్గానికి చెందిన డాక్టర్ శ్రీనాథ్ తెలుగుదేశం పార్టీలో చేరుతూ శాశ్వత సభ్య త్వం తీసుకున్నారు. అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్య ంలో తీసుకోవడం అందరికీ తెలిసినదే. తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి స్థానిక క్లస్టర్ ఇన్‌చార్జ్ సరిపూటి రమణ మాజీ నగర అధ్యక్షులు కృష్ణకుమార్, మాజీ యాదవ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నారాయణస్వామి యా దవ్, మాజీ కోఆప్షన్ మెం బర్ మున్వర్ టిఎన్‌టియుసి నగర అధ్యక్షులు పూల బాషా, నాయ కులు హాన్నూర్, యన్‌బికె నారా యణస్వామి, లక్ష్మిదేవమ్మ తదిత రులు కలిసి తెలుగుదేశం పార్టీలో చేరి శాశ్వత సభ్యత్వం తీసుకున్న ందుకు స్వాగతిస్తూ శాలువా పుష్పగుచ్ఛంతో సత్కరించారు.

టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న డా.శ్రీనాథ్‌ని సన్మానిస్తున్న టిడిపి నేతలు

మాదిగ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగే సదస్సును జయప్రదం చేయండి

రాప్తాడు, నవంబర్ 7 ప్రభాతవార్త

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు స్వతంత్రకుమారి ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డా క్టర్ సామ్రాట్ కె.బి.మధుమాదిగ జాతీయ నాయకులు ఎమ్మార్పిఎస్, ఎంఎస్ పి ఉమ్మడి అనంతపురం జిల్లా నాయకులు పాల్గొని మాట్లాడుతూ.. నవయు గ అంబేద్కర్, మహాజన నేత, యస్సీ వర్గీకరణ విజయ రథ సారథి మంద కృష్ణ మాదిగుమ్మడి అనంతపురం జిల్లాకు సుప్రీం కోర్టు తీర్పు తరువాత మొదటి సారిగా మాదిగల ఆత్మీయ సదస్సుకు విచ్చేస్తున్న సందర్భంగా మాది గ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకులు విజయ, తబితా, కరుణ మాదిగలు సన్నాహక సదస్సు నిర్వహించడానికి అనంతపురం వస్తున్న సందర్భంగా సద స్సును జయప్రదం చేయడానికి రాప్తాడు నియోజక వర్గంలోని మాదిగ లోని మాదిగ ఉపకులాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్ట ర్ సామ్రాట్ కె.బి. మధు జాతీ య నాయకులు ఉమ్మడి అనం తపురం జిల్లా మహిళ అధ్యక్షు లు స్వతంత్రకుమారి, కె.ఉషా రాణి ఐహెచ్‌ఆర్‌ఓ నాయకులు ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్ యక్షులు శాంతికు మారి, నగర అధ్యక్షులు పద్మావతి, విహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు జయమ్మ, రాప్తా డు మండల కన్వీనర్ నరసింహులు, వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మార్పిఎస్ నేతలు

ఉచిత డిఎస్సీ శిక్షణ పరీక్ష నిర్వహణ తేది

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సాంఘీక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా నిరుపేదద ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత వసతి, ఉచిత భోజ నాది సదుపాయాలతో డిఎస్సీ శిక్షణను పేరు ప్రఖ్యాతలు గడించిన ప్రైవేటు శిక్షణ సంస్థలను గుర్తించి వాటి ద్వారా శిక్షణ ఇప్పించుటకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదే విధంగా అర్హులైన అభ్యర్థులు సంబంధిత పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ కూడా నమోదు చేసుకోవడం జరిగింది. ఇందుమూలంగా నమోదు చేసుకున్నటువంటి అభ్యర్థులకు తెలియజేయడమేమనగా, స్క్రీనింగ్ టెస్ట్‌కి సంబంధించి ఈనెల 10న ఆ దివారం పరీక్ష నిర్వహించడం జరుగు తుంది. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి వెళ్లేటప్పుడు రెండు పాస్ట్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఫోటో ఆధారిత ధ్రువీకరణ పత్రం అనగా ఆధార్, పాన్, ఓటర్ ఐడెంటిటీ, పాసుపోర్టు తదితరాలు వెంట తీసుకుని పోవాలెను. అభ్యర్థులు వారి యొక్క హాల్ టికెట్లను ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనుటకు అవ్వస్ ఇవ వ్వడమైంది. పరీక్షకు హాజరయ్యేటప్పుడు ఎటువంటి ఎలక్ట్రానిక్ ఉపకరణాలను తీసుకొని వెళ్లరాదు. పరీక్షకు హాజరైన అభ్యర్థి వారి వెంట సంబంధిత హాల్ టికెట్, ఫోటో ఐడెంటిటి కార్డు, పెన్ మాత్రమే తీసుకొని వెళ్లవలెను. కావున మోదు చేసుకున్నటువంటి ప్రతి అభ్యర్థి తప్పకుండా ఈ స్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరు కావాల్సిందిగా కోరారు. సందేహాల నివృత్తి కొరకు ఎగ్జామినేషన్ షెంటర్లకు సంబంధించి 9440027718, 9963296433 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

వర్షాభావంతో నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించండి - సిపిఎం పార్టీ నేతలు

రాప్తాడు, నవంబర్ 7 ప్రభాతవార్త

రాప్తాడు అనంతపురం రూ రల్ మండల కమటీ ఆధ్వ ర్య ంలో మహాసభ జరిపి ప్రాం తీయ కమిటీ ఏర్పాటు చేయ డం జరిగింది. ప్రాంతీయ కార్యదర్శిగా మన్నీల రామాంజి నేయులు, 9 మందితో కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సావిత్రమ్మ, బాల రంగయ్యలు హాజరై మాట్లాడుతూ.. హంద్రీ నీవా కాలువ నుంచి రోజు6 వేల క్యూసెక్కులు నీరు తీసుకురావడం కోసం కాలువలు వెడల్పు, పిల్లకాలు వలు చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు తాగునీరు అందించే విధంగా బడ్జెట్‌లో రూ.7వేల కోట్లు నిధులు కేటాయిం చాలని, ఇండ్లు లేని వారికి మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు కట్టుకోవడా నికి ఆరు లక్షల రూపాయలు కేటాయించాలని ఉపాధిహామీ చట్టంలో అవినీతికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని 200 రోజుల పనిదినాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కమిటీ సభ్యులు ఎం.పోతులయ్య, సిద్దయ్య, మధు పుష్పరాజు, మల్లేష, రాయమ్మ రాజు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం పార్టీ నేతలు

జర్దోసి మగ్గం వర్క్ కంప్యూటర్ టాలీపై ఉచిత శిక్షణ

పామిడి, నవంబర్ 7 ప్రభాతవార్త

అనంతపురంలోని రూడ్ సెట్ సంస్థలో జర్దోషి మగ్గం వర్క్ క ంప్యూటర్ టాలీపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ విజయలక్ష్మి గురువారం ప్రభాతవార్త ద్వారా తెలియజేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి ఈ నెల 13వ తేది నుంచి 30రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు ఉండాలని శిక్షణ భోజనం, ఉండటానికి వసతి కల్పించడం జరుగుతుందని మరిన్ని వివరాలకు 9618876060, 8309915577 నెంబర్లకు ఫోన్ ద్వారా సంప్రదించాలని ఆమె కోరారు.

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల అనంతపురంలో సంభవ్ ఫౌండేషన్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ప్రారంభోత్సవం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త

సంభవ్ ఫౌండేషన్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను గవర్న మెంట్ ఆర్ట్స్ కాలేజ్.. అనంతపు రంలో నూతనంగా గురువారం కీ యా సంస్థ ప్రతినిధులు కబ్ డా ంగ్లి, యాంగ్ గిల్మ, ప్రభుత్వ ఆర్ట్ స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్యాం కమొలి శ్రీరాములు నాయ క్, ఎస్‌విఐటిఐ కళాశాల ప్రిన్సి పాల్ సుధాకర్, సంభవ్ ఫౌండే షన్ ప్రతినిధులు చేతులు మీదుగా ప్రారంభించారు. మన అనంతపురం జిల్లాలో ఉన్న యువతకు ఉద్యోగ ఉపా ధి అవకాశాలు కల్పించ డం కోసం సంభవ్ ఫౌండేషన్ వారు ఈ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభిం చడం చాలా అభినందించ దగ్గ విష యమన్నారు. అలాగే యువత సంబవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొ ని ఉద్యోగస్తులుగా స్థిరపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంభవ్ ఫౌండేషన్ సభ్యులు గిరిధర్, అనిల్‌కుమార్, రవికు మార్, కంచన్ మేవర, శ్రీజ, సంభశ్ ఫౌండేషన్ స్కిల్ సెంటర్ అనంతపురం స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

సంభవ్ ఫౌండేషన్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ప్రారంభిస్తున్న దృశ్యం

సేవా నిరతిని చాటుతున్న సత్యసాయి సేవా సమితి

పామిడి, నవంబర్ 7 ప్రభాతవార్త

పట్టణానికి చెందిన సత్యసాయి సేవా సమితి వారు తమ సేవా నిరతిని చాటుకున్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు గురువారం సత్యసాయి సేవా సమితి వారు. 20 వేల విలువచేసే సర్జికల్ సా మాగ్రిని అందజేశారు. ఈ సంద ర్భంగా ఆసమితి అధ్యక్షులు విశ్వ నాథ్ మాట్లాడుతూ.. సంపా దించిన దానిలో కొంత దేవుని సేవ, నిరుపేదలను ఆదుకోవడానికి వినియో గించటంతో పుణ్యఫలం సిద్ధిస్తుందని తద్వారా పర మాత్ముని కృప ఉంటు ందన్నారు. నిరుపేదలకు వైద్యసేవలను అందిస్తున్న ప్రభుత్వ వైద్యుల సేవలు అభినం దనీయం అన్నారు. ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శివకార్తికరెడ్డి మాట్లాడు తూ.. సత్యసాయి సేవా సమితి వారు ప్రభుత్వ వైద్యశాలకు సర్జికల్ సామా గ్రిని అందజేయడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.నారాయణ మూర్తి, వాసవి మాతృ మండలి అధ్య క్షురాలు రాజేశ్వరి, సత్యసాయి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శివకార్తికరెడ్డి సర్జికల్ సామాగ్రిని అందజేస్తున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు

నిర్బంధ శిక్షణతో టీచర్లను శిక్షించ వద్దు - ఆపస్ నేతలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త

ఉపాధ్యాయులకు శిక్షణ పేరుతో ఈ టెక్నాలజీ యుగంలో కూడా రెసిడె న్షియల్ శిక్షణ పేరిట వారం రోజులుపాటు భార్య పిల్లలకు, తల్లిదండ్రులకు దూరం చేసి మానసిక ఆందోళనకు గురిచేసి నిర్బంధన శిక్షణ నిర్వహించి శిక్షించవద్దని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లా ప్రదాన కార్యదర్శి ఎర్రిస్వామి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏలూరు జిల్లా అగిరిపల్లిలో లీడర్‌షిప్ శిక్షణలో మృతి చెందిన ప్రధానోపాధ్యాయులు రత్నకుమార్ మరణానికి ఆంధ్రప్రదేశ్ ఉపా ధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ పక్షాన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రత్నకుమార్ మరణానికి ప్రభుత్వం, విద్యాశాఖ ఉన్నతా ధికారులు బాధ్యత వహించాలని తెలిపారు.

అంగన్‌వాడీ పిల్లలను మీ సొంత పిల్లలుగా భావించండి - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, నవంబర్ 7 ప్రభాతవార్త

అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలను మీ సొంత పిల్లలుగా భావించి సేవలు చేయాలని నూ తనంగా నియామకమైన అంగన్ వాడీ ఉద్యోగులకు ఎమె ల్యే బండారు శ్రావణిశ్రీ సూచిం చా రు. గురువారం మండల కేంద్ర లోని తహశీల్దారు కార్యాల యంలో నూత నంగా ఎంపికైన శింగనమల,గోవిందరా యునిపేట, కల్లూరు, బుక్కరాయ సముద్రం, రాఘవేంద్ర కాలనీ అంగన్‌వాడీ ఉద్యోగులకు నియా మక పత్రాలను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలకు మంచి పౌష్టికా హారం అందించాలని సమయ పాలన అందిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బ్రహ్మయ్య, ఎంపిడిఓ నిర్మలా కుమారి, సిడిపిఓ ఉమా శంకర్మ్మ, సూపర్‌వైజర్లు ధనలక్ష్మి, కౌశల్య, ఉమా దేవి, వాణిశ్రీ, హేమలత, అన్నపూర్ణమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

రైఫిల్ షూటింగ్‌లో విజయం సాధించిన విద్యార్థికి అభినందన

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త

కోర్ట్ రోడ్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వి తీక్షన్‌సాయి అనే విద్యార్థి అండర్-14 విభాగంలో రాజమండ్రిలో జరిగిన స్టేట్ లెవెల్ రైఫిల్ షూటింగ్ పోటీలలో తృతీయ బహుమతిని సాధించాడు. గెలుపొందిన ఈ విద్యార్థిని ఏజిఎం సుబ్బారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థి కృషజకి కారణమైన తల్లిదండ్రులని ఉపాధ్యాయులను ప్రశంసలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం ఏఓ గోపాల్ డీన్లు అప్పలనాయుడు, సిరాజుద్దీన్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

బిఎన్‌ఆర్ కాలనీ సమీపంలో గల మినరల్ వాటర్ ప్లాంట్‌ను పంచాయితీ స్వాధినం చేసుకోవాలి. మంచి నీరు అందించాలి ఎస్సీకాలనీ,బిఎన్‌ఆర్ కాలనీ ప్రజలు.

అనంతపురం రూరల్,నవంబర్07ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ బిఎన్‌ఆర్ కాలనీ సమీపంలో గల మినరల్ వాటర్ ప్లాంట్‌ను గ్రామ పంచాయితీ స్వాధినం చేసుకునే విధంగా చర్యలు తీసుకుని మాకు మంచి నీరు అందించాలని ఎస్సీకాలనీ,బిఎన్‌ఆర్ కాలనీల ప్రజలు మండల అధికార లను కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం గ్రామ సర్పంచ్ అంజినేయులు యాదవ్ బిఎన్‌ఆర్ కాలనీ సమీపంలో తన స్వంత ఖర్చులతో మంచినీరు అందించడం కోసం మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ఉచితంగా బిఎన్‌ఆర్ కాలనీ,ఎస్సీకాలనీలో నివాసించే మాకు అందరికి మంచినీరు అందించడం జరిగిందని కాని మొన్న జరిగిన ఎన్నికలలో టిడిపి అధికారంలోకి రావడంతో గ్రామంలో కొంతమంది టిడిపి నాయకులు సర్పంచ్ చేస్తున్న అభివృద్ధి పనులకు అడ్డు పడడమే కాకుండా ఆయన చేసిన పనులకు బిల్లులు కాకుండా చేయడం జరుగుతుండంతో ఆయన ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను కోనసాగించడానికి ఇబ్బందులు పడుతున్నాని ఇక నేను మీకు మంచినీరు అందించాలేనని తెలపడం జరుగుతుందని కావున సర్పంచ్ కాలనీలా ప్రజల మంచికోసం ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను పంచాయితీ వారు స్వాధినం చేసుకుని వాటర్ ప్లాంట్‌లో చెడిపోయిన పరికరాలకు మరమత్తులు చేయించి ఎస్సీకాలనీకి,బిఎన్‌ఆర్‌కాలనీకి మంచినీరు అందించే విధంగా మండల అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులుగా కోరుతున్నామన్నారు.

బిఎన్‌ఆర్ కాలనీ సమీపంలో ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి మినరల్ వాటర్ ప్లాంట్.

9న ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా సమావేశం

నూతన కార్యవర్గ ఎన్నికలు - జయప్రదం చేయాలని నాయకుల పిలుపు

అనంతపురం, నవంబరు 7, ప్రభాతవార్త ప్రతినిధి

ఈ నెల 9వ తేదీన ఉమ్మడి అనంతపురం జిల్లా ఆంధ్రప్రదేశ్ ఉదో ్యగుల సంఘం సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశంలో నూతన జిల్లా కార్యవర్గ ఎన్నికలు జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగు సంఘం కన్వీనరు కన్వీనర్లు జూపల్లి రమణకుమార్, ఉమ్మడి అనంతపురం జిల్లా కన్వీనరు విజయభాస్కర్‌రెడ్డిలు తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 9వ తేదీన ఉదయం 10 గంటలకు అనంతపురం నగరంలోని ఉపాధ్యాయభవన్‌లో ఈ సమావేశం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ఉద్యోగు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆస్కారరావు, రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్‌రాజులు హాజరవుతారని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని శాఖల నుంచి ప్రతి ఉద్యోగి ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న కన్వీనరు జూపల్లి రమణకుమాం

సికిల్ అనీమియా టెస్ట్‌లు అందరూ చేయించుకోవాలి..ఎంపీపీ

బుక్కరాయసముద్రం నవంబర్ 7 ప్రభాతవార్త

ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన పీఎం జన్మన్ కార్యక్రమంలో భాగంగా సికిల్ అనీమియా టెస్ట్‌లు తప్పక చేయించుకోవాలని ఎంపీపీ దాసరి సునీత అన్నారు. గురువారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని గురుకులం ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ల్లో సికిల్ సెల్ అనీమియా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వారితోపాటు వైద్యాధికారి స్వాతిలక్ష్మి,ఎంపీడిఓ సల్మాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ పీఎం జన్మన్ ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యయ మహా అభియాన్ కార్యక్రమంలో భాగంగా 2047 నాటికి సికిల్ సెల్ అనేమియా వ్యాధి నిర్మూలన మిషన్ ప్రారంభించడం జరిగిందన్నారు.సికిల్ సెల్ అనీమియా వ్యాధి వారసత్వంగా వచ్చి ఎర్ర రక్తకణాల రుగ్మతల సమూ హం ఇక్కడ మన రక్తంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తికి కారణమయ్యే జన్యువులు లోభూయిష్టంగా ఉంటాయి,రక్తంలో హిమోగ్లోబిన్ శరీరంలోని వివిధ భాగా లకు ఆక్సిజన్ తీసుకువెళ్తుందన్నారు.లోపభూఇష్ట జన్యులతో హీమోగ్లోబిన్ శరీరంలో ఏ భాగంలో నైనా కణజాలం అవయవ నష్టానికి దారితీస్తు ంద న్నారు.ఈ వ్యాధి లక్షణాలు ఈ విదంగా ఉంటాయన్నారు. రక్తక ణాల సంఖ్య తగ్గడం, కళ్ళు పసుపు రంగులోనికి మారటం తీవ్రమైయిన ఒళ్ళు నొప్పులు శ్వాసతీసుకోవడంలో ఇబ్బంది అలసట తరచువచ్చే అంటు వ్యాధులు అవయ వన ష్టం కలిగించుట తదితర లక్షనా లతో కలిగి ఉంటాయ న్నారు. 186 మంది విద్యార్థులకు వైద్యపరిక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూల్క్ ప్రిన్సి పాల్ హీరానాయక్, సిహెచ్సి ఓ మోహన్‌రావు ,పీహె చ్ఎన్‌లు వెంకట్, లక్ష్మమ్మ, చెన్నమ్మ,టెన్త్ ఎడ్యుకేటర్ ఫాతి మా, సూపర్ఎ ైజర్లు సత్య నారాయణ శాస్త్రి, జానీరాజ్,హెల్త్ అసిస్టెం ట్స్ ధనుంజయ్య, ఆనంద్, జయం తి, రుషింగ్మ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లడుతున్న ఎంపీపీ సునీత

తెలుగుదేశం ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం తగదు

ఆత ్మకూరు నవంబర్ 7 ప్రభాతవార్త

తెలుగుదేశం ప్రభుత ్వంపై అసత్య అరోపణలు చేయడం తగుదని వైసీపీ ఎంపిపి హేమలతపై టిడిపి నాయకులు ధ్వజమెత్తారు.మండల కేంద్రంలో గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో టిడిపి నాయకురాలు మాట్లాడుతూ ఎంపిపి హేమలత టిడిపి ప్రభుత్వంపై చేసిన అసత్య అరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవాచేశారు.వైసీపీ పాలనలో దోపిడిలు,దౌజన్యాలు,భూ ఖబ్జాలు,మహిళలపై దాడులు జరిగినది వాస్తవం కాదాని ప్రశ్నించారు.బి,యాలేరు గ్రామానికి చెందిన కురుబ అలివేలమ్మను వైసీపీ నాయకులు ఇంటిలో ఉన్న ఆమెను ఈడ్చుకొని వచ్చి జుట్టును కత్తిరించిన సంఘటన మర్చిపోయిన్నావా ఎంపిపి అని ఎద్దేవా చేశా రు.మీ వైఎస్ఆర్ ప్రభుత్వంలో ఎంతో మంది మహిళలపై జరిగిన దాడు లు,అత్యాచారాలు కనపడలేదాని ఎంపిపిపై మండిపడ్డారు.ద్వాక్రా మహిళల తో వెయ్యి రూపాయలు వసూలు చేసి అమ్మ డైరీ పేరుతో మహిళలను మో సం చేసింది మీ ప్రకాష్‌రెడ్డి కాదాన్నారు.ఇలాంటి తప్పుడు రాజకీయాలు చేసి రాష్ట్రంలో మీ పార్టీకి ప్రతిపక్ష కూడా లేకు ండా ప్రజలు గుణపాఠం చెప్పార న్నా రు.మహిళలు అభివృద్ధి సాధించారం టే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలోనే అని పేర్కొన్నారు.మహిళలు ఆర్థికాభి వృద్ధికి ద్వాక్రా సంఘాలు ద్వారా పునాది వేసింది ముఖ్యమంత్రి చంద్రబ ాబు కాదాని తెలియ జేశారు.ఈ కార్యక్ర మంలో హిందూపురం పార్లమెంట్ మహి ళా నాయకు రాలు లక్ష్మిదేవమ్మ, మాజీ ఎంపిపి మారెక్క, చెన్నమ్మ ,టిడిపి ఎంపి టిసి పారిజాతమ్మ,టి డిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

జడ్పిటిసి నీలం భాస్కర్ కు నోటీసులు

బుక్కరాయసముద్రం, నవంబర్ 7 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల జడ్పిటీసి నీలం భాస్కర్‌కు రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు జారిచేసిం ది. జడ్పిటీసి నీలం భాస్కర్ మాట్లడుతూ గత ప్రభుత్వ ంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో అభి వృద్ధికోసం పనిచేసినందుకు ప్రస్తుత టిడిపి ప్రభుత్వం కక్షగట్టి నోటీసులు జారీచేసిందన్నారు.ప్రజలచేత ఎన్నోకోబ డిన తనపై టిడిపి ప్రభుత్వం కక్షగట్టి మానసికంగా వేదింపులకు గురిచేస్తుం దన్నారు.వైకాపాలో క్రీయశీల కంగా పనిచేసినందుకు కూటమి ప్రభుత్వం వైఫల్యా లను ఎత్తిచూ పుతునందుకు రాష్ట్ర సైబర్ కమీషనర్ రేట్ నుంచి నోట సులు జారీచేశాం న్నారు.ప్రజలకు అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి మంచిచే యాలే తప్ప ఇలా ప్రతిపక్షపార్టీ నాయకలు,కార్యకర్తలు, ప్రజాప్రతి నిధుల పై కేసులు పెట్టడం సరైయిందికాదన్నారు.మండలంలో జడ్పిటీసితో పాటు సాకే లక్ష్మినారాయణ,నిమ్మల భాస్కర్‌కు నోటీసులు వచ్చాయని తెలిపారు.

నీలం భాస్కర్ ఫైల్‌ఫోటో

గంజాయి విక్రేతల అరెస్టు

పట్టుబడిన గంజాయిని చూపుతున్న పోలీసులు

అనంతపురం, నవంబరు 7, ప్రభాతవార్త ప్రతినిధి

గంజాయి విక్రయిస్తున్న ముఠాను నాలుగో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 20 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నా రు. గురువారం పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అదనపు ఎస్పీ అడ్మిన్ డి.వి.రమణమూర్తి మాట్లాడుతూ దిలీప్, సాకే వినయ్‌కుమార్, సయ్యద్ జబ్బార్, ఎం.రమేష్, సి.భాస్కర్, పప్పురు జయరాం, సురేష్‌బాబు, అహ్మద్ ఫర్హన్, అప్పేచెర్ల మహేంద్ర, చవిటీ ప్రదీప్, తిమ్మాపురం ఇమామ్‌సాబ్‌లు ఒక్క ముఠాగా ఏర్పడి గంజాయిని ఇతర రా ష్ట్రాల నుంచి తరలించి విక్రయించే వారు. కిలో గంజాయి రూ.5వేలకు అమ్మేవాళ్లు దీలిప్ బంక కీలకమైన నిందితుడు. నాలుగో పట్టణ సిఐ సాయినాథ్ ఆధ్వర్యంలో గంజాయి విక్రయిస్తున్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ బృందం గంజాయి విక్రియస్తున్న 11 మంది ముఠాను అరెస్టు చేశారు. వారి నుంచి 20 కిలోల గంజాయి, రెండు బైకులు, 11 సెల్‌ఫోన్లు, 2500 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు.

నాగలగుడ్డం తాండాలో రక్త పరీక్షలు - తరిమెల పిహెచ్‌సి డాక్టర్ శంకర్‌నాయక్

శింగనమల, నవంబర్ 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాగల గుడ్డం తాండా గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గిరిజన గ్రామ ప్రాంతాల్లో చికిల్ సెల్ అనిమియా రక్త పరీక్షలు నిర్వహించాలన్న ఆదే శాల మేరకు గురువారం రక్త పరీక్షలు నిర్వ హించినట్లు డాక్టర్ శంకర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చికిల్ సెల్ అనిమియా (జన్యుపరమైన రక్తహీ నత) 40 సంవత్సరాలు వయ స్సుగల దాదాపు 50 మందికి రక్త పరీక్షలు నిర్వహించి నట్లు వారు తెలి పారు. వారికి చికిత్స అందించడం కూడా జరుగుతుంద న్నారు. ఈ కార ్యక్రమంలో వెస్ట్ నర్సాపురం ఆరోగ్య కార్యకర్త రమణ, గీత, రామాంజినమ్మ, హెల్త్ ప్రొవైడర్ వరలక్ష్మి, ఆశా కార్యకర్త

అందరి సహకారంతో సిహెచ్‌సి అభివృద్ధికి కృషి చేద్దాం

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి హాజరైన అధికారులు

.శింగనమల, నవంబర్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కమ్యునిటీ హెల్త్ సెంటర్ అందరి సహకారంతో అభివృద్ధికి కృషి చేద్దామని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. గురువారం ఆమె మండలకేంద్రంలోని కమ్యునిటీ హెల్త్ సెంటర్ నూతన కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రి అభివృద్ధి కొరకు నూతన కమిటీని నియమించిందని కమిటీ చైర్మన్‌గా తాను, కో కన్వీనర్‌గా ఎంపిడిఓ, తహశీల్దారు స్వచ్ఛంద సేవా నిర్వహకులు, మహిళా సంఘ సభ్యురాలు ఉంటారని ఇక నుంచి ఆసుపత్రి అభివృద్ధికి ప్రతి ఒక్కరి సలహాతో ముందుకెళ్తామని, రోగులకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేద్దామని ఆమె పేర్కొన్నారు.

ఆసుపత్రికి వచ్చే రోగులకు క్యాంటీన్‌ను ఏర్పాటు చేసి భోజన వసతి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఇక నుంచి ప్రతి నెలా కమిటీ సమావేశాన్ని నిర్వహించి చేయవలసిన పనులపై నిర్దిష్ట ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకెళ్దామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బ్రహ్మయ్య, ఎంపిడిఓ నిర్మలాకుమారి, సిడిపిఓ ఉమా శంకరమ్మ, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ గైనకాలజిస్ట్ చంద్రకళ, డా.శంకర్‌నాయక్, మాజీ జడ్పిటిసి శాలిని, టిడిపి నాయకులు జిసి.బాబు, సి.వెంకటేష్, మాసుల్ చంద్రమోహన్, గుర్రం లక్ష్మినారాయణ, శంకర్‌నారాయణ, బోయ సత్యనారాయణ, ముంతా వెంకటేష్, బోయ అక్బర్, వీరాంజినేయులు, ఫకృద్దీన్, కాయల రమణయాదవ్, రాజబాబు, నన్నే, జడేజా, పంచాయితీ కార్యదర్శి లీలారాణి, విఆర్‌ఓ తాతయ్య, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనంత ఆణిముత్యాలు కింద ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు సహాయం అందించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 7 ప్రభాతవార్త

అనంత ఆణిముత్యాలు ఎడ్యుకేషన్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ కింద ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అనంత ఆణిముత్యాలు ఎడ్యుకేషన్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంత ఆణిముత్యాలు కింద జిల్లాలో ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు ఎంత వరకు మేలు చేయగలుగుతామో అంత మేలు చేసేందుకు అవసమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎవరైనా సామాజిక ఆర్థికంగా వెనుకబడి చదువు కునేందుకు ఇబ్బందులు పడుతున్న పేద విద్యార్థులను గుర్తించి కమిటీ దృష్టికి తీసుకరావాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వస్తున్న అర్జీల్లో నిజంగా ఎవరైనా అర్హత కలిగిన వారు వుంటే వారికి సహాయం అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగా జాయింట్ కలెక్టర్ ఉపాధ్యక్షులుగా, డిఆర్‌ఓ జనరల్ సెక్రటరీగా, డిఆర్‌డిఎ పిడి జాయింట్ సెక్రటరీగా, కలెక్టరేట్ ఏఓ ట్రెజరర్‌గా, డిఇఓ, బిసి వెల్ఫేర్ డిడి, డిటిబ్ల్యుఓ, సోషల్ వెల్ఫేర్ డిడి, ఎల్డిఎం ఎగ్జిక్యూ టివ్ మెంబర్లుగా అనంత అణిము త్యాలు ఎడ్యు కేషన్ అండ్ డెవ లప్‌మెంట్ సొసైటీని 2008 లో ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ఈ సొసైటీ కింద బిసి సంక్షేమ శాఖలో తాత్కాలిక ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఎస్‌సి మాదిగ కమ్యూనిటీకి చెందిన కె.వెంకటేశులు తన కుమార్తె కె.రాణికి బ్యాంకు పరీక్షల శిక్షణ కోసం ఆర్థిక సహాయం చేయా లని దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈ అంశాన్ని ఆర్డీఓ, తహశీల్దార్‌తో విచారణ చేసి విద్యార్థికి నందా యలలో ఉన్న శ్రీగురుకుల రాఘవేంద్ర కోచింగ్ సెంటర్‌కు ఫీజులు పంపేందుకు కమిటీ ఆమోదం తెలిపిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ మలోల, డిఇఓ ప్రసాద్‌బాబు, డిఆర్‌డిఎ పిడి ఈశ్వర య్య, బిసి సంక్షేమశాఖ డిడి కుష్బూకొఠారి, పిడబ్ల్యుఓ రామాంజినేయులు, ఎల్‌డిఎం నర్సింగరావు, కలెక్టరేట్ ఏఓ అలిగ్జాండర్, ఏపిఓ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడితే కఠిన చర్యలు - జిల్లా ఎస్పీ రత్న

పుట్టపర్తి (కలెక్టరేట్), నవంబర్ 7, ప్రభాతవార్త

సోషల్ మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేసినా, అసభ్యకర పోస్టులు పెట్టినా, అలాంటివారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రత్న గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చే విధంగాను, వ్యక్తిగత పేరుపై ఫోటోలు మార్ఫింగ్ చేసినా, మానాభిమానాలు దెబ్బ తినేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా సోషల్ మీడియా వేదికగా మతపరమైన, సున్నిత అంశాల్లో అవాస్తవాలు ప్రచారం చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అసభ్యకరమైన పోస్టులు పెట్టే వారిపై సైబర్ సెల్ సోషల్ మీడియా విభాగం ద్వారా ప్రత్యేక నిఘా ఉంచామని, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవన్నారు. అవాస్తవ ప్రచారాలను ప్రజలు ఎవ్వరూ నమ్మవద్దని ఎస్పీ సూచించారు. ఫేక్ న్యూస్ వ్యాప్తి చేయడంతో పాటు, అలాంటి మెసేజ్‌లను ఫార్వర్డ్ చేసే వారిపై నిఘా ఉంచామన్నారు. నిజానిజాలు తెలుసు కోకుండా సోషల్ మీడియాలో పోస్ట్ చేసే వారిపై, షేర్ చేసే వారిపై, సంబధిత గ్రూప్ అడ్మిన్లపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

జిల్లా ఎస్‌పి వి.రత్న

రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

-కాన్పుల సమయంలో ఒక్క తల్లి కూడా చనిపోకూడదు - పీహెచ్‌సీల వారిగా హెల్త్ స్టేటస్ ఇండికేటర్స్ తయారు చేయాలి - అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ -కూడేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్

ఉరవకొండ, నవంబర్ 7 ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ కూడేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మందుల గది, వార్డు, అత్యవసర చికిత్స గది తదితరాలను పరిశీలించిన కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుభ్రంగా ఉంచుకొని అన్ని పరికరాలను వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రసూతి మరణాలపై సమీక్ష నిర్వహించడం జరుగుతోందని తల్లులు చనిపోతే ఎలాంటి చర్యలు తీసుకోవాలని అనే దానిపై దృష్టి సారించడం, ఆరోగ్య శాఖపై నిఘా పెట్టడం జరిగిందన్నారు. ఇందులో క్షేత్రస్థాయిలో తల్లుల నమోదు జరగాలని, వారికి పౌష్టికాహారం ఇవ్వాలని, ప్రసవాలు ఇబ్బంది కంగా లేకుండా ఉండాలని, సంక్లిష్టంగా ఉంటే హైరిస్క్ అని భావించి ఇక్కడి ఆసుపత్రుల నుండి పైస్థాయికి పంపించాలన్నారు. దానిపై గ్రామస్థాయి, మెడికల్ అధికారి వారిగా వివరంగా సమీక్ష చేస్తున్నామన్నారు. దానికి ఈరోజు శ్రీకారం చుడుతూ కూడేరు మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగిందన్నారు. పీహెచ్‌సీ పరిధిలో పీహెచ్‌సీ హెల్త్ ప్రొఫైల్‌ని తయారు చేసుకోవాలని, ఆ హెల్త్ ప్రొఫైల్‌లో ఎన్ని ఇల్లు ఉంటాయి, దగ్గరలోని పీహెచ్‌సీ ఏది, ఏరియా ఆసుపత్రి, జీజీహెచ్ ఎంత దూరంలో ఉంది అని తయారు చేసుకోవాలన్నారు. దీని ద్వారా తల్లులకు అవగాహన కల్పించేందుకు వీలుం టుందన్నారు.

పీహెచ్‌సీ పరిధిలో తల్లులు ఎంత మంది చనిపోయారు, ఐదేళ్ళలోపు వారు, పుట్టిన బిడ్డలు ఎంత మంది చనిపో యారు, ఎయిడ్స్ సోకిన వారు ఎంత మంది ఉన్నారు అనే వివరాలు తయా రు చేసుకుంటారన్నారు. పీహెచ్‌సీ వారిగా హెల్త్ స్టేటస్ ఇండికేటర్స్ తయా రు చేయడంవల్ల ప్రజారోగ్యాన్ని బాగా పెట్టగలుగుతామని, ప్రజల ఆరోగ్య సమస్యలను అరికట్టగలుగుతామన్నారు. ఆ నేపథ్యంలో కూడేరులో ఒక ప్రయోగం మొదలు పెట్టామని జిల్లాలో ఉన్న అన్ని పీహెచ్‌సీల్లో కూడా ఆ పీహెచ్‌సీ మెడికల్ ఆధికారి ప్రొఫైల్‌ని తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. తద్వారా ఆర్థికంగా వారికి ఏ ం కావాలి, అందులో ఎన్‌క్వాస్ సర్టిఫికేషన్ (నేషనల్ క్వాలిటీ అస్సూరెన్స్ సర్టిఫికేషన్) కూడేరు పీహెచ్‌సీ తెచ్చుకున్నారని దానిని రెన్యూవల్‌కు పంపించాలన్నారు. క్వాలిటీ సర్టిఫికేషన్ ప్రతి పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, ఏరియా ఆసుపత్రి తెచ్చుకోవాలనేది కార్యచరణ ప్రణాళిక తయారు చేస్తున్నా మని డిసెంబర్ ఆఖరికి 20 ఆసుపత్రులకు తెచ్చుకోవాలని ప్రణాళిక పెట్టుకున్నామన్నారు. ప్రతి మూడు నెలలకు 20 ఆసుపత్రులకు క్వాలిటీ సర్టిఫికేషన్ తెచ్చుకోవాలని చూస్తున్నామని, అందుకు డబ్బు అవసరం ఉంటుందని ఇందుకు సంబంధించి ప్రత్యేక కమీషనర్, సెక్రెటరీతో మాట్లాడి బడ్జెట్ కావా లని అడుగుతున్నామన్నారు. నాన్ ఫైన్సాన్షియల్‌కు సంబంధించి డాక్టర్లు స్టెతస్కోప్, ఐడి కార్డు వేసుకోవాలని, శిక్షణ తీసుకోవాలని, నర్సులు రిజిస్టర్ నిర్వహించాలని, ఫార్మసిస్టు నిల్వలు చూడాలన్నారు. ఉన్న వనరులతోనే ప్రొసీజర్స్ అండ్ ప్రోటోకాల్ లాంటివి చేయాలని అనుకున్నా మన్నారు. నాణ్యమైన ఆరోగ్య సేవలు ఇస్తుంటే తల్లులు, ప్రజారోగ్యం బాగుంటు ందన్నారు. విష జ్వరాలను అరికట్టగలుగుతామనే లక్ష్యంతో యాక్టివిటీని జిల్లాలో మోదలు పెట్టామని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. క్షేత్రస్థాయిలో ఒక్క తల్లి కూడా చనిపోరాదన్నారు. తల్లులతో ఇంటరాక్షన్ చేపడుతున్నామని, ఏఎన్‌ఎం, ఆశ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఒక నాణ్య మైన గైడెన్స్ తల్లులకు ఇవ్వాలని, తల్లులు కూడా వాటిని వినాలని, ఏ కారణంతో వినడంలేదని చూడాలని, సామాజిక, కుటుంబ ఒత్తిడులు ఉన్నాయా, వాటన్నింటినీ ఎఫెక్టివ్ ఎంగేజ్‌మెంట్ విత్ మదర్ అనేది ఆరోగ్యశాఖతోపాటు ఐసీడీఎస్ సమన్వయంతో చేపడుతున్నామని వివరిం చారు. దీని ద్వారా గతంలో కంటే గత మూడు నెలలు పరిస్థితి ఎంతో బాగుందన్నారు. మెడికల్ అధికారులకు నగంలోని జీజీహెచ్‌లో శిక్షణ రొటేషన్‌లో నిర్వహిస్తామని, జిల్లాలో 45 రూరల్ సీహెచ్‌సీలు, 20 యు పీహెచ్‌సీలు ఉంటే వారానికి ఒక డాక్టర్ జీజీహెచ్‌లోని ప్రసూతి విభాగంలో శిక్షణ పొందాలని తద్వారా సంక్లిష్ట కేసులను ఎలా చేయాలనే దానిపై అవగాహన వస్తుందని క్షేత్రస్థాయిలో డాక్టర్ల నైపుణ్యాలు మరింత మెరుగుపడేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఈ.బి.దేవి, మెడికల్ ఆఫీ సర్లు డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ సౌమ్యరెడ్డి, తహశీల్దార్ మహబూబ్‌బాషా, సర్పంచ్ లలితమ్మ, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య సేవలపై వైద్యులతో మాట్లాడుతున్న అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

డీఎంహెచ్‌ఓ ఈ.బి.దేవికు సూచనలిస్తున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

సహనంతో రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి కృషి చేయండి

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, నవంబర్ 7 ప్రభాతవార్త

గత ప్రభుత్వం వైఫల్యం కారణంగా నియోజకవర్గ వ్యాప్తంగా రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని ప్రతి చిన్న విషయానికి పరిష్కారం కొరకు జిల్లా కేంద్రంలోని స్పందన కార్యక్రమానికి ప్రజ లు వెళ్లి అర్జీలు ఇస్తున్నారని, ఇక నుంచి ఆ పద్ధతి మారాలని రెవెన్యూ సిబ్బంది ప్రజలకు సహనం, ఓపికతో సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో ఆమె గ్రామ సచివాలయ ఉద్యోగులు, సర్వేయర్లు, విఆర్‌ఓలతో ప్రత్యేక సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రీ సర్వే జరిగిన గ్రామాలలో ఇబ్బడిముబ్బడిగా రెవెన్యూ సమస్యలు ఉన్నాయని పవిత్రమైన ఈ వృత్తిలో ఉన్న మీరు ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కొన్ని దశాబ్దాలుగా నెలకొన్న భూ సమస్యలు పరిష్కారించాలంటే కచ్చితంగా సమస్యలు ఉంటాయని, అయితే న్యాయ బద్ధంగా వాటిని పరిష్కరించాలని, సమస్యల పరిష్కారం కోసం ఎవరైనా అవినీతికి పాల్పడితే కచ్చితంగా చర్య లు ఉంటాయని ఆమె హెచ్చరిచారు. ఈ సందర్భంగా ఆమె సమస్యల పరిష్కారంలో వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశల్దారు బ్రహ్మయ్య,ఎంపిడిఓ నిర్మలా కుమారి, సిడిపిఓ ఉమా శంకరమ్మ, డిప్యూటీ తహశీల్దారు ప్రకాష్ రావు ,సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి, మండల సర్వేయర్ స్టీఫెన్ వరకు మార్, మండల వ్యాప్తంగా పని చేస్తున్న గ్రామ సర్వేయర్లు, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

సమావేశానికి హాజరైన రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులు

గొల్లపల్లి రహదారిలో రైల్వే బ్రిడ్జి కోసం రూ.25కోట్లు మంజూరు - ఎమ్మెల్యే కాలవ

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, నవంబర్ 07 ప్రభాతవార్త:

రాయదుర్గం పట్టణ సమీపంలో గొల్లపల్లి రోడ్డు ఆంజినేయస్వామి పాదాల వద్ద రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి రూ.25కోట్లు మంజూరైనట్లు స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివా సులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఆర్‌అండ్‌బి అధికారులు జె.ప్రసాద్‌రెడ్డి ఈఈ, పి.రవిశంకర్‌రెడ్డి డిఈ, నాగేంప్రసాద్, ఏఈ, రైల్వే అధికారులు జయదీష్ సాయిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌అండ్‌బి రహ దారి కావడంతో రైల్వే అధికారులతో సమన్వయంతో నిర్మాణం ఏర్పాటు కానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గతంలోనే పట్టణంలో అనంతపురం- కణేకల్లు రోడ్డులల్లో అర్ధాంతరంగా ఆగిన రైల్వే బ్రిడ్జిలను త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ మూడు బ్రిడ్జిల ఏర్పాటుతో రాయదుర్గంలో ట్రాఫిక్ సమస్య దాదాపు తగ్గుతుందని, దీంతో రాయదుర్గం పట్టణంలో వ్యాపార లావాదేవీలు కూడా పెరుగనున్నట్లు ఆయన తెలిపారు.

క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

.శింగనమల, నవంబర్ 7 ప్రభాతవార్త

క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్ తోనే సాధ్యమని ఎమ్మెల్యే బండారుశ్రావణిశ్రీ పేర్కొన్నారు. గురు వారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన దినోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 18 సంవ త్సరా లు నిండిన ప్రతి ఒక్కరికి ముందస్తు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహిసున్నట్లు ఆమె తెలిపారు. ఈ పరీక్షల వలన ముందు జాగ్రత్తలు తసీఉకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బ్రహ్మయ్య, ఎంపిడిఓ నిర్మల కుమారి, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ గైనకాలజిస్ట్ చంద్రకళ, డాక్టర్ శంకర్‌నాయక్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సాగునీటికి ప్రతిపాదనలే కాదు నిధులు కావాలి

అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

జిల్లాలోని సాగునీటి వనరుల అభివృద్ధి కోసం అధికారులు ప్రతిపాదనలకే పరిమితం కాకుండా నిధులు రాబట్టాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. పిఏబిఆర్ రిజర్వాయర్‌ను 11, 10 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించాలని నిర్ణయించి మూడు దశాబ్దాలు పూర్తయినా ఇప్పటికీ అమలు కాలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం మరోసారి పిఏబిఆర్ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. 1994లో ప్రారంభమైన ఈ రిజర్వాయర్ పూర్తి సామ ర్థ్యానికి తగ్గట్టుగా భూ సేకరణ ఇప్పటి వరకు జరగలేదు. ప్రభుత్వాలు మారుతున్నాయే తప్పా లక్ష్యం నెరవేరలేదు. దీనివల్ల తుంగభద్ర డ్యామ్‌లో నీరు ఉన్నప్పటికీ రిజర్వాయర్‌లో నిలువ పెట్టుకునే అవకాశం లేకుండా పోయింది. ఈ నెలలో ప్రవేశ పెడుతున్న రాష్ట్ర బడ్జెట్‌లో ఇందుకు అవసర మైన నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాకు ఉన్న ఒకే ఒక నికర సాగునీటి వనరు తుంగభద్ర డ్యాం అక్కడి నుండే తెలిసి ద్వారా వస్తున్న నీటిలో కొంత భాగాన్ని పిఏ బిఆర్‌లో నిలువ పెట్టి జిల్లాలోని శ్రీ సత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకాలకు ఉపయోగిస్తున్నారు. ఈ రిజర్వాయర్‌లో 11 టీఎంసీలు నిలువ పెట్టుకోగలిగితే లక్షన్నర ఎకరాలకు నీటి భద్రత కలిపించే అవకాశం ఉంది. కర్ణాటక సరిహద్దు నుంచి ఆంధ్రలోకి ప్రవేశించే తుంగభద్ర నీటిని కాపాడుకునేందుకు ఉంతకల్లు దగ్గర ఒక రిజర్వాయర్ నిర్మించాలని 15 సం వత్సరాల క్రితం చేసిన ప్రతిపాదనను కూడా ఈ బడ్జెట్‌లో పూర్తి చేయాలన్నారు. ఈ రెండు రిజర్వాయర్ల ద్వారా జిల్లాలో తాగు, సాగునీటి వనరులను అభివృద్ధి చే యాలి, గత నెల 15 నుంచి 21 వరకు సిపి ఎం ఆధ్వర్యంలో సాగునీటి వనరుల కోసం బస్సు యాత్ర, కలెక్టర్ ఆఫీస్‌ముందు ధర్నా చేశాము. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ స్పందించి అధికారులతో సమీక్షిస్తుండడం మంచి పరిణామం. వారి ప్రయత్నాలు ఆచరణలో నెరవేరేటట్లు బడ్జెట్ నిధులు కేటాయింపుకు ప్రభు త్వంపై ఒత్తిడి తేవాలని జిల్లాలోని ఎంఎల్‌ఏలకు సిపిఎం తరుపున విజ్ఞాపన పత్రాలు అందజేస్తామని గుర్తు చేశారు. సాగునీటి వనరులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పూర్తి చేయడం ద్వారా ఈ ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలని సిపిఎం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని కోరుతున్నదన్నారు.

వి.రాంభూపాల్

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

మడకశిర నవంబర్ 07 ప్రభాతవార్త; తిరుమల తిరుపతి పాలక మండలి సభ్యులుగా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు బుధ వారం తిరుమలలో ప్రమాణ స్వీకారం చేసిన తరువాత శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకొన్నారు. అనంతరం గురువారం రాష్ట్ర సచివాలయంలో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు ఉపముఖ్య మంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్‌ను కలసి తిరుమల తిరుపతి పాలకమండలి సభ్యులు గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను ఘనంగా సన్మానించి శ్రీవేంకటేశ్వర స్వామి ప్రతిమను అందించారు. ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ శాసన సభ్యులు ఎంఎస్.రాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉపముఖ్యమంత్రి పవన్‌ను సన్మానిస్తున్న ఎంఎస్.రాజు

కడప కౌన్సిల్ సమావేశంలో మేయర్ పక్కన కుర్చీ చేయాలనడం మేయర్‌ను అవమానించినట్లే -

నగర మేయర్ మహమ్మద్‌వసీం

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 7 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తరువా త ఇతర ప్రజాప్రతి నిధుల హక్కులను కూడా కాలరాయాలని చూస్తున్నారని అనంతపురం నగర మేయర్ మహమ్మద్‌వసీం సలీం విమర్శించారు. గురువారం అనంతపురం నగర పాలక సంస్థ మేయర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేయర్ మాట్లాడుతూ కడప కౌన్సిల్ సమావేశం లో మేయర్ కూర్చున్న స్థానం వద్దకు వెళ్లి ఎమ్మెల్యే మాట్లాడిన తీరును పరిశీలిస్తుంటే రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కొనసాగుతుందా లేక రెడ్‌బుక్ రాజ్యాంగం కొనసాగుతోందా అనే అనుమానం కలుగు తోంద న్నారు. గత ఐదు నెలల కాలంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ంలో అధికారం లోకి వచ్చిన తరువాత హత్యలు, అత్యాచారాలు, కక్షసాధిం పు చర్యలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం కుట్రలు, కుతంత్ర ాలతో ప్రజలు తీవ్ర అవస్తలు పడుతున్నారన్నారు. కడప కౌన్సిల్ హాల్‌లో స్థానిక ఎమ్మెల్యే మాధవిరెడ్డి వ్యవహరించిన తీరు సరైందికాదని ఆయన పేర్కొన్నారు.

మాట్లాడుతున్న మేయర్ మహమ్మద్‌వసీం

జిల్లాలో 5.06 లక్షల మందికి దీపం-2 ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ

- సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు పంపిణీ - మొదటి ఉచిత సిలిండర్‌కు మార్చి 31వరకు వ్యవధి - జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 7 ప్రభాతవార్త

జిల్లాలో 5,05,831 మందికి దీపం-2 పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నామని జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ తెలిపారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీకాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో దీపం-2 అమలుపై తీసుకుంటున్న చర్యల గురించి పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం దీపం-2 పథకం ద్వారా అర్హత వున్న ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో 5.05.831 మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లను ప్రతి నాలుగు మాసాలకు ఒకటి చొప్పున సంవత్సరానికి మూడు సిలిండర్లను ఉచితంగా అందచేయడం జరుగుతుందన్నారు. ఆధార్‌కార్డు ఇవ్వాల్సిన అవసరం లేదని ఇప్పటికే గ్యాస్ కనెక్షన్‌కు వినియోగదారుల ఆధార్‌కార్డు బ్యాంకు అకౌంట్ లింకు అయి వుంటుందని కావున్నా ఆటోమెటిక్‌గా ప్రభుత్వం ద్వారా అర్హులైన వాందరికి వారు ఆధార్ లింకు చేసిన మొబైల్ నెంబర్‌కు గ్యాస్ బుక్ అయినట్లు ఎస్ఎంఎస్‌లు వస్తాయన్నారు. గ్యాస్ సిలిండర్ నియోగదారునికి అందించిన 48 గంట ల్లోపు రాయితీ మొత్తం వారి బ్యాంకు ఖాతాలో జమ అవుతుందన్నారు. ఈ క్రమంలో ఎవరికైనా ఏదైనా సమస్యలు ఉత్ప